





# కరపత్రం

SINCE 2014

ఆదివారం జనవరి 12 2025 | సంపుటి :0 | సంచిక : 91 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## జనవరి నెలాఖరు కల్లా ఉస్మానియాకు శంకుస్థాపన



- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజైన్
- గోషామహల్ లో ఆ దిశగా చర్యలు చేపట్టండి
- అత్యాధునిక వసతులతో నిర్మించాలె
- గ్రీనరీ, పార్కు కూడా ఉండేలా చూడండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

2లో

## త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తాం: మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.

శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.

## ప్రయాణికులను ఇబ్బంది పెడితే ప్రైవేటు బస్సుల సీజ్






హైదరాబాద్: సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. "ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి" అని పేర్కొన్నారు.

2లో


## సంక్రాంతికి సొంతూళ్లకు..

పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాలు క్రాస్



హైదరాబాద్ : సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూళ్ల బాట పట్టారు ప్రజలు. సొంతూళ్లకు వెళ్లే వాహనాలకు రాజధాని నుంచి విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే రహదారులు వాహనాలకు కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్ – విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యంగా అవుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. 12 టోల్ బూత్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపునకు వాహనాలను పంపిస్తున్నారు.

## కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి.. ఐదుగురు యువకులు మృతి



సిద్దిపేట: సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


## భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు : ఎమ్మెల్సీ కవిత



యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రోద్భలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని స్పష్టం చేశారు. భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరని తేల్చిచెప్పారు. ఈ దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు.

2లో

## దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది: కేటీఆర్



- యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.
- ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు.

ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

2లో

## ఇలాంటి దాడులు పునరావృతమైతే ఊరుకునేది లేదు.. యాదాద్రి ఘటనపై హరీశ్‌రావు ఫైర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.

2లో

# జనవరి నెలాఖరు కల్లా ఉస్మానియాకు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఈ నెలాఖరు కల్లా ఉస్మానియా దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై ఇవాళ తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా దవాఖాన నిర్మాణం ఉండాలన్నారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలన్నారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలని చెప్పారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ దవాఖానలకు దీటుగా అత్యాధునిక వసతులతో నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలని ఆదేశించారు.

## భవిష్యత్తు తరాలకు ఓబన్న వీర గాధ ను అందించాలి :ఎమ్మెల్యే

**-5 మంది వడ్డెర విద్యార్థులకు ఉచితంగా సివిల్ ఇంజనీరింగ్ చదివిస్తా.**

**- మున్సిపాలిటీ నుంచి ఓబన్న విగ్రహం ఏర్పాటు కోసం రూ. 5 లక్షలు**



భవిష్యత్తు తరాలకు వడ్డే ఓబన్న వీర గాధ అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వడ్డెర ఓబన్న 218 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో వారి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఆయన గుర్తు చేశారు.బహుజన యుద్ధ వీరుల సహాస గాధలను మనం స్మరించుకోవాలని వారు ప్రజలకోసం చేసిన త్యాగాలను సదా గుర్తుంచుకోవాలి అని ఆయన చెప్పారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్‌లో 5 మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.మహబూబ్ నగర్ అభివృద్ధి కి పునాది రాయి వేసిన వడ్డెర జాతి అభ్యున్నతికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని చెప్పారు. మున్సిపాలిటీ నుంచి ఈ విగ్రహం ఏర్పాటు కోసం 5 లక్షల రూపాయల అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ్యూల్ దాసరి, మైనారిటీ నాయకులు ఫయాజ్ నాయకులు వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీజీ.. రూపాయి పతనంపై మీ సమాధానమేంటి?: ప్రియాంక



దిల్లీ: అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా తగ్గిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు.


"చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి" అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

## దిల్లీ ఎన్నికలు.. ఆయనే భాజపా సీఎం అభ్యర్థి..: కేజ్రీవాల్

దిల్లీ: దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో ఆప్, భాజపా ఒకదానిపై ఒకటి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారం ప్రకారం భాజపా సీఎం అభ్యర్థి రమేశ్ బిధూడీ అని ఆమ్‌ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇంతకుముందు దిల్లీ సీఎం ఆతిశీ కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు .

"మాకున్న సమాచారం మేరకు రమేశ్ బిధూడీనే భాజపా తన సీఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండుమూడు రోజుల్లో దీనిపై ప్రకటన రానుంది. సీఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు. దేశ రాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. భాజపా తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత.. దిల్లీ అభివృద్ధి, ఇతర అంశాలపై

## వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటాలి: మాజీ మంత్రి



(ప్రతినిధి-మహబూబ్‌నగర్)

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలని కోరారు. సమాజ హితం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని చెప్పారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు.వడ్డెర సంఘ సంక్షేమ భవనానికి స్థలంతో పాటు భావన నిర్మాణానికి అవసరం ఐన నిధులు తన హయాంలో ఇవ్వడం జరిగిందని అన్నారు. విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో తన ఫోటో తో ఉన్న బ్యానర్ లను చించి వేశారు.. కానీ ప్రజల గుండెల నుంచి తీసివేయలేరని అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామం.. ట్యాంక్ బండ్..రోడ్లు..వెయ్యి పడకల ఆస్పత్రి..చెరువులు.. ఇలా ఏ అభివృద్ధి చుసిన తాను ప్రజలకు కనపడతానని అన్నారు.బ్యానర్ లు చించి పైశశిక ఆనందం పొందుతున్నారని తెలిపారు.కార్యక్రమం లో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టాన అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులూ నర్సింహా, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లా సరిహద్దులో స్మగ్లింగ్‌యత్నం.. భగ్నం చేసిన బీఎస్ఎఫ్



మాల్దా: బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 సమయంలో దాదాపు 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బైర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లాష్‌లైట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు.

అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు,హైబీమ్ ఫ్లాష్‌లైట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షీదాబాద్, మాల్దా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పుర్, ఫార్జిపరా, హరినాథ్‌పుర్, చురియంత్‌పుర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.

## దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?: హరీశ్‌రావు

ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. "ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?" అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## ప్రయాణికులను ఇబ్బంది పెడితే ప్రైవేటు బస్సుల సీజ్

మొదటి పేజీ తరువాయి

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: కమిషనర్**

ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. "పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం" అని వివరించారు.

### భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ ఒక బూటకమని తేటతెల్లమైందని, అది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణమని ధ్వజమెత్తారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందని, హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్ని గూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ జరిపిన దాడి వారి అసలు రంగును బట్టబయలు చేసిందని, కాంగ్రెస్ విష సంస్కృతికి ఇదొక నిదర్శనమని చెప్పారు. ఇలాంటి సిగ్గుమాలిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అసలేం జరిగిందంటే..

హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. వాళ్లందరూ డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.

### ఇలాంటి దాడులు పునరావృతమైతే ఊరుకునేది లేదు.. యాదాద్రి ఘటనపై హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని హరీశ్‌రావు తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. యథా రాజ తథా ప్రజా అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన అని ప్రశ్నించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా అని కాంగ్రెస్ నాయకులపై హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా అని నిలదీశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదని.. తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## సంక్రాంతికి సొంతూళ్లకు..

**పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాలు క్రాస్**

మొదటి పేజీ తరువాయి



అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు ప్రతి సెకన్‌కు 4 వాహనాలు వెళ్తున్నాయి. అంటే పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాల్ ఏపీకి వెళు న్నట్లు అధికారులు తెలిపారు. ఇక హైవేపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను ఒక క్రమపద్ధతిలో ముందుకు పోనిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా అక్కడక్కడ భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు.

# నుమాయిష్ గా స్థిరపడ్డ హైదరాబాద్ ఎగ్జిబిషన్

# ముస్లింల ఆధిపత్యంలో చిక్కుకున్నదా !

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

దశాబ్దాలుగా హైదరాబాద్ ఇండస్టియల్ ఎగ్జిబిషన్ ప్రసిద్ధి గాంచింది. ముస్లిం రాజుల పాలనలో ఉర్దూ భాష ప్రభావం మొత్తం రాజ్యంలో ఖచ్చితంగా ఉన్నది.ఎగ్జిబిషన్ ను ఉర్దూలో నుమాయిష్ అని పిలుస్తారు.ఇందులో అభ్యంతరం లేదు.తెలుగు మాట్లాడే వాళ్ళు ఎగ్జిబిషన్ కు వెళ్తున్నామని చెప్పేవారు. నుమాయిష్ అని తక్కువ మంది అనేవారు. ఈ ఎగ్జిబిషన్ ను నుమాయిష్ అని పిలవడం తప్పుకాదు.84 సంవత్సరాలుగా ఈ ఎగ్జిబిషన్ నడుస్తున్నది.మొట్టమొదటి ఎగ్జిబిషన్ 1938 సం.లో హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్లో ప్రారంభించబడింది.అప్పుడు దీనిని నుమాయిష్ మన్సువత్ ఎ ముల్కీ పేరుతో ప్రారంభించారు.సమాజంలోని పెద్దలు ఈ ఎగ్జిబిషన్ రూపకర్తలు.పేరున్న న్యాయవాదులు,ఇంజనీర్లు,డాక్టర్లు, ప్రముఖ సమాజ సేవకులు,రాజకీయ నాయకులు కలిసి "ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్" నేతృత్వంలో మొదటిసారి 1938వ సంవత్సరం నాంపల్లి పబ్లిక్ గార్డెన్?లో 10రోజుల పాటు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(నుమాయిష్?) ప్రారంభమైంది. ఆ తర్వాత 1946లో నాంపల్లి మైదానంలోని 26 ఎకరాల సువిశాల స్థలంలో నిర్వహించారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడం, 1948లో హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడంతో ఈ రెండేళ్లు నుమాయిష్ ఏర్పాటు చేయలేదు.1949లో తిరిగి నాంపల్లి మైదానంలోనే ప్రారంభమైంది. అప్పుడు నుమాయిష్ పేరును ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌గా మార్చారు. అప్పటి నుంచి 2020 వరకు విరామం లేకుండా ఏటా నుమాయిష్ దిగ్విజయంగా కొనసాగింది. కానీ, మధ్యలో కరోనాతో మళ్లీ విరామం పడింది. ఇప్పుడు పూర్తిస్థాయిలో నుమాయిష్ ఎగ్జిబిషన్ నిరంతరాయంగా నడుస్తున్నది.ప్రతి



NUMAISH - 2025

Press Note

The 84th All India Industrial Exhibition, 2025, organised by the Exhibition Society will be inaugurated on 3rd January, 2025.

Sri A.Revanth Reddy, Hon'ble Chief Minister, Govt. of Telangana, has kindly consented to be the Chief Guest and Inaugurate the Exhibition.

The All India Industrial Exhibition also known as Numaish will now open on 3rd of January 2025 instead of 1st of January 2025. This decision comes after Union Government declared a seven-day national mourning after the passing of former Prime Minister Dr Manmohan Singh




ఏడాది దాదాపు 25 లక్షల మంది ఈ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు.మొదట ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మొదలైన ఈ ఎగ్జిబిషన్ ఇప్పుడు దాదాపు 20 కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వానికి సమకూర్చుతున్నది.మొదట స్థానిక ఉత్పత్తులు మాత్రమే అమ్మే ఈ ఎగ్జిబిషన్ క్రమంగా దేశ వ్యాప్త వ్యాపారులను ఆకర్షించింది. కానీ ఈ ఎగ్జిబిషన్ జనానికి కాశ్మీర్ ఉత్పత్తుల పట్ల అభిమానం పెరిగింది. మెల్ల మెల్లగా కాశ్మీర్ ఉత్పత్తులకు, హైద్రాబాద్ ఎగ్జిబిషన్ కేరాఫ్ అడ్రస్ అని పేరు స్థిరపడింది.ఇంతవరకు సరే..కానీ నేటి పరిస్థితి పూర్తిగా విభిన్న కోణాన్ని సంతరించుకున్నది.కాశ్మీరీ ముస్లింలతో పాటు మొత్తంగా అన్ని రాష్ట్రాల ముస్లింలకు ఈ ఎగ్జిబిషన్ స్థావరంగా మారింది.టి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు ప్రత్యేక పీఠ వేయడం మొదలయ్యింది.ఈ ఎగ్జిబిషన్లో ముస్లిం సంతుష్టీకరణ విధానం అమలు చేయటం మొదలయ్యింది.పేరుకు ఇది అందరి ఎగ్జిబిషన్ గా మాత్రమే మిగిలింది.ఇప్పుడు 90 శాతం విక్రేతలు ముస్లింలే అని అపవాదులు వినిపిస్తున్నాయి.కేవలం 10 శాతం మాత్రమే హిందువులకు దుకాణాలు కేటాయించబడుతున్నాయని విమర్శకుల నిశ్చితాభిప్రాయం.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎగ్జిబిషన్ నిర్వహణ ను పూర్తిగా ఇస్లామీకరణ చేసిందని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.ఇది ఆరోపణ మాత్రమేనా! నిజమా! అనేది స్టాల్ ల కేటాయింపు లిస్ట్ చూస్తే తెలిసిపోతుంది.ఈ ఎగ్జిబిషన్ ఇప్పుడు కేవలం నుమాయిష్ గా మాత్రమే పిలవడం బహిరంగ రహస్యమే.మెజారిటీ హిందువులు సందర్శించి వస్తువులు కొనే ఈ ఎగ్జిబిషన్ వల్ల హిందువుల డబ్బులు ముస్లింల జేబులకు చేస్తున్నాయని హిందూ సంఘాలు ప్రచారం చేస్తున్నాయి.ఈ ఎగ్జిబిషన్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మొత్తంగా కేవలం అంటే కేవలం 15 స్టాల్ లు మాత్రమే ఏర్పాటు చేస్తున్నాయి.ఉదరపోషణ అందరి హక్కు.దీనికి కులం మతం లెక్కలు కట్టడం తప్పు.కానీ, జరుగుతున్న ఈ ఆర్థిక హక్కు, వ్యాపార హక్కు లో మత కోణం స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు ఈ ఉదారవాద సెక్యులర్ బోధనలు ఎవ్వరికీ రుచించవు.ఈ ఎగ్జిబిషన్ ను నుమాయిష్ అనడం తప్పు కాదు. కానీ హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ అనే పిలుపును కనుమరుగు చేస్తే తప్పు. ఈ ఎగ్జిబిషన్ కాస్తా నుమాయిష్ గా మాత్రమే పరిగణించబడి,అలాగే పిలవబడితే సహజంగా ఈ ఎగ్జిబిషన్ కూడా వివాద కేంద్రమవుతుంది.మెజారిటీ హిందువులకు మెజారిటీ స్టాల్ లు లభించనప్పుడు ఖచ్చితంగా విమర్శ ఎదురవుతుంది.అంతే కాదు, ఈ ఎగ్జిబిషన్ మెజారిటీ ప్రజల నిరాదరణకు గురవుతుంది.ఈ ముస్లిం సంతుష్టీకరణ విధానాలను ఈ ఎగ్జిబిషన్ లో జొప్పించడం తప్పు.ఉన్నత ఆదర్శంతో మొదలైన ఈ ఎగ్జిబిషన్ ను రాజకీయ నాయకులు తమ క్రీడా స్థలంగా మార్చకూడదు. ఈ బాధ్యత ప్రభుత్వానిది.ఏ పార్టీ ప్రభుత్వమైనా ఇటువంటి సార్వజనీక ప్రదర్శనల పట్ల నిష్పాక్షిక ధోరణి ప్రదర్శించాలి.ఇప్పటికే మన దేశం, ప్రతి రంగంలో మత దృక్కోణంలో సతమతమవుతున్నది.ఈ దరిద్రం ఎగ్జిబిషన్ కు సోకకూడదు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రదర్శన లో కూడా జనాభా దామాషా పద్ధతిలో దుకాణాల కేటాయింపు సాగాలి.హిందువుల్లో పేదలకు తమ ఉత్పత్తులను ప్రదర్శించి అమ్ముకొనే అవకాశం కల్పించాలి.ఇది రాజ్యాంగ హక్కు.మెజారిటీ ఈజ్ లా..అని చట్టం చెబుతున్నది.

మెజారిటీ హిందువులకు మెజారిటీ దుకాణాలు లభించాలన్నది చట్టబద్ధమైన డిమాండ్ అవుతుంది.ఓట్ల వేటలో అనాలోచితంగా ప్రభుత్వాలు ఇలా మెజారిటీ మత పేదలను,మెజారిటీ మత వ్యాపారులను నిరాదరణకు గురి చేస్తే మెజారిటీ హిందువులు తమ హక్కుల కొరకు గళం విప్పుతారు.అప్పుడు సెక్యులర్ వాదన చెల్లదు. దానిని హిందూ మతోన్మాదుల రాజకీయ కుట్ర అని విమర్శలు గుప్పించినా ఫలితం ఉండదు.జనాభా నిష్పత్తి ప్రకారం హిందువులకు న్యాయంగా 80 శాతం దుకాణాలు దక్కాలి.ఈ లెక్కగాని,ఈ డిమాండ్ గానీ తప్పా ఒప్పా అని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాల కేటాయింపు పట్ల సహేతుక గణన చేయాలని నిజమైన సెక్యులర్ల అభిప్రాయం.ఇది మత హక్కు కాదు, రాజ్యాంగం కల్పించిన సమాన వాటా హక్కు.

## వేములకుర్తిలో వాలీబాల్ టోర్నమెంట్





**కరపత్రం, కోరుట్ల నియోజక వర్గం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో వివేకానంద జయంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ జరిగింది.మాజీ ఎంపిటిసి సభ్యులు పెంట లక్ష్మీ - లింబద్రి సౌజన్యంతో, వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈసందర్భంగా గ్రామానికి చెందిన 11 వాలీబాల్ జట్టులు పాల్గొన్నాయి.వాలీబాల్ పోటీలను నిర్వహకులు పారంభించారు. రెండు రోజుల పాటు వాలీబాల్ పోటీలు జరుపుటకు అసోసియేషన్ నిర్ణయించింది.వివేకానంద జయంతి సందర్భంగా విజేతలకు బహుమతులు అందచేయనున్నారు. ఈకార్యక్రమంలో యామాపూర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న, సేవాదళ్ మండల అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, బుర్రి ముత్యం,తరి రామానుజం, ఆరె రమేష్ ,టోర్నీ నిర్వహకులు బర్కం నిఖిల్, ఆరె పవన్ తోపాటు యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.బి అంకతి భరత్ సౌజన్యంతో

## లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



మర్యాదపూర్వకంగా కలిసిన యూనియన్ నాయకులు శాలువాతో సత్కరించారు.

**కరపత్రం, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి. జనవరి 11**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ నాయకులు శ్రీశైలం గౌడ్ ని మర్యాదఎ?పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులను శ్రీశైలం గౌడ్ సన్మాంచి.తాను నిరంతరం మీకు అందుబాటులో ఉంటానని, కార్మికులకు ఏ సహాయం కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కాంత రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను లక్ష్మణరావు పరుశురాం వెంకటయ్య అశోక్, ఆంజనేయులు రమేష్ శివరాజ్, పి శ్రీనివాస్ ప్రభాకర్ శంకరయ్య, హఫీజ్, నారాయణరెడ్డి, నరసింహారావు, వినోద్, కన్నయ్య, సుధాకర్ ,వెంకట స్వామి గౌడ్, విష్ణు రామ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు పిలుపుమేరకు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం

**– సంతోషం వ్యక్తం చేసిన డా.కూన వేణుగోపాలకృష్ణ**

**కరపత్రం, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**

మైసూర్ మహారాజ్ హెచ్.ఈ. శ్రీ యాదువీర్ కృష్ణ దత్తు చమరాజా వడ్డీఆర్, మైసూర్లో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రానికి కి చెందిన ప్రముఖ వక్త, సామాజిక ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం పలకడం జరిగింది,మైసూర్ లో నిర్వహిస్తున్న మహాతరమైనటువంటి స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు వారికి తెలంగాణ రాష్ట్రం నుండి ఆహ్వానం పలకడం తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితికి గర్వ కారణంగా చెప్పుకోవచ్చు, అనేక సంవత్సరాలుగా యువజన సంఘాలకు యువజన ఉద్యమాలకు పురుడుపోస్తూ సామాజిక అసమానతులను రూపుమాపడం కోసం స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని యువతి



యువకులను చైతన్యం చేస్తూ సమాజ శ్రేయస్సుకోసం భారతదేశం గర్వపడే విధంగా భారతదేశం యువజన శక్తి భరతమాత ముద్దుబిడ్డ మహానీయుడు స్వామి వివేకానంద ఆశయ సాధన తో అనేక సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం అందుకొని విజయాలు సాధించి యువజన సంఘాలకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల నాయకులైన డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ శ్రీకారం చుట్టినటువంటి యువజన ఉద్యమాలకు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం కీర్తిని సాధించుకోవడం జరిగింది, ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ద్వారా స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 2000 మంది యువతి యువకులను విద్యార్థిని విద్యార్థులను చైతన్యం చేసి స్వామి వివేకానంద ఆశయ సాధనకు ఆ మహనీయుని స్ఫూర్తిగా ర్యాలీ నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోని గొప్ప చరిత్ర సృష్టించిన మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘాల స్ఫూర్తిని గుర్తించి మైసూర్ మహారాజు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సామాజిక ఉద్యమ కెరటం, ప్రముఖ వక్త, యువజన సంఘాలకు స్ఫూర్తి, డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణకు మైసూర్ మహారాజు నుండి ఆహ్వానం లభించింది.ఈ ఆహ్వానాన్ని మన్నించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ బయలుదేరి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సత్తాను మైసూర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కీర్తిని ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితికి గొప్ప గుర్తింపు తీసుకురావడం కోసం శ్రీకారం చుట్టి బయలుదేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు ఆహ్వానించడం తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నాకు ఎంతో సంతోషంగా ఉందని డా. కూన వేణుగోపాల కృష్ణ పత్రికా సమావేశంలో తెలియజేయడం జరిగింది.

## వడ్డెర ఓబాన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

– ఓబాన్న చిత్రపటానికి పులమలలు వేసి నివాళు అర్పించి కేక్ కట్ చేసిన పరమేశ్వర్ రెడ్డి

**కరపత్రం, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**

వడ్డెర ఓబాన్న బ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న వారి జయంతి సందర్భంగా వడ్డెరా సంఘము నాయకులు గండికోట గణేష్ అద్వర్యం లో చిల్కానగర్ లో ఏర్పాటు చేసిన ఓబన్న చిత్రపటానికి పులమలలు వేసి నివాళు అర్పించి కేక్ కట్ చేసిన పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో గుంజి సంతోష్ కుమార్ ,ఉపేందర్ ,శివ కుమార్ ,రఘూపతి రెడ్డి ఆగంరెడ్డి జగన్నాథ్ గౌడ్ రాజేష్ ముదిరాజ్ మొయినుద్దీన్, శ్రీరాములు, మహేందర్, రఘు, రాధాకృష్ణ, డేవిడ్, జహంగీర్, జగదీష్ ,జి మహేష్, భాస్కర్ జంగయ్య,సోనుగౌడ్ , అమరేశ్వరి, సుశీల,ప్రేమలత, జ్యోతి, సురేందర్, బీఎం కిరణ్, సోను, కిరణ్,సుబ్బారావు, సాయిలు,పాల్గొన్నారు

# అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ కు సర్వం సిద్ధం

**పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**
**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జనవరి 13 నుంచి 15 వరకు నిర్వహణ**
**వివిధ రూపాలలో కనువిందు చేయనున్న కైట్స్, నోరూరించే మిఠాయిలు**




**హైదరాబాద్, జనవరి 11: కరపత్రం**
అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ సిద్ధమవుతోంది. సంక్రాంతి పండగ సందర్భంగా జనవరి 13, 14, 15వ తేది వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో 7వ అంతర్జాతీయ కైట్ & స్వీట్ ఫెస్టివల్ ను నిర్వహించేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఈ సందర్భంగా బేగంపేట్ హరిత ప్లాజాలో పర్యాటక, సాంస్కృతిక శాఖ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటర్నేషన్ కైట్, స్వీట్ ఫెస్టివల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు స్వీట్ స్టాల్స్ ను మంత్రి సందర్శించి, వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు తమ ఇంట్లోనే తయారు చేసిన సాంప్రదాయ మిఠాయిల రుచి చూశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ మినీ ఇండియా అని, దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కాస్మోపాలిటన్ సిటీలో స్థిరపడ్డారని వెల్లడించారు. 3 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో 16 దేశాల నుంచి 47 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 14 రాష్ట్రాల నుంచి 60 దేశవాళీ కైట్ క్లబ్ సభ్యులు, పాల్గొని పలు డిజైన్లలో రూపొందించిన పతంగులను ఎగుర వేస్తారని తెలిపారు. వీటితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను, తెలంగాణ పిండి వంటలను స్టాళ్లలో అందుబాటులో ఉంచుతారని పేర్కొన్నారు. తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలు, వారసత్వ కట్టడాలు, ప్రాచీన దేవాలయాలను సందర్శించాలని కోరారు. తెలంగాణ టూరిజం శాఖ అందుకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. పర్యాటక ప్రదేశాలను సందర్శించడం వల్ల ఆ ప్రాంత చరిత్ర సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవడం పాటు స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.
వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. రాబోయే రోజుల్లో కైట్ స్వీట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ... భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా ఇలాంటి ఫెస్టివల్ ఎక్కడ నిర్వహించరని, అదే తెలంగాణ ప్రత్యేకతని అన్నారు. కైట్ ఫెస్టివల్ లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం కైట్ ఫెస్టివల్ కు మూడు రోజుల్లో 15 లక్షల మంది దాకా వస్తారని అంచనా ఉంది. ప్రదర్శన తిలకించటానికి వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్. డి. సోలంకి, క్లిక్ కన్వీనర్ లిబి బెంజిమన్, దేశీయ, అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు సత్వర సేవలందించాలి!

**అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం**
**తట్టిఖానా సెక్షన్ పరిశీలన**
**ట్యాంకర్ డెలివరీల్లో పెండెన్సీ లేకుండా చూడాలని సూచన**

**హైదరాబాద్ జనవరి 11 కరపత్రం**
ఈ వేసవిలో జలమండలి వినియోగదారులకు సత్వర సేవలు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. తట్టిఖానా సెక్షన్‌ను ఆయన జలమండలి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. వెయిటింగ్ పిరియడ్, పెండెన్సీ తగ్గించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వాటిని సమర్థంగా అమలు చేస్తే.. సకాలంలో వినియోగదారులకు ట్యాంకర్ డెలివరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. కమర్షియల్



విధానంలో ట్యాంకర్లు బుక్ చేసే.. హాస్టళ్లు, హాస్పిటల్స్, హెూటల్స్, మాల్స్ తదితర వినియోగదారులతో అగ్రిమెంట్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. పగటి సమయంలో గృహ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా.. రాత్రి సమయంలో వీరికి ట్యాంకర్ డెలివరీ చేసేందుకు ఏర్పాటు చేయాలన్నారు.
తట్టిఖానా సెక్షన్‌లో ఇప్పటికే 20 ట్యాంకర్లతో దాదాపు 150 ట్రిప్పులను డెలివరీ చేస్తున్నారు. ఇదే డిమాండ్ కొనసాగితే ఏప్రిల్ నాటికి రోజూ 400 ట్రిప్పులు కావాలి. ఇప్పుడున్న ఫిల్లింగ్ స్టేషన్‌లోని ఫిల్లింగ్ పాయింట్స్ నిర్మాణ పద్ధతి వల్ల ఒక ట్యాంకర్ నింపడానికి 15 నిమిషాలు పడుతుంది. తగిన ఏర్పాట్లు చేయడం వల్ల ఈ ఫిల్లింగ్ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గించుకుంటే అనుకున్నదాని కంటే రెట్టింపు ట్రిప్పులు సరఫరా చేయవచ్చని అంచనా వేశారు. దీని వల్ల వెయిటింగ్ పిరియడ్, పెండెన్సీ తగ్గడంతో పాటు, ప్రజలకు సకాలంలో నీరు సరఫరా చేయవచ్చు.
గతేడాది భూగర్భ జలాలు అడుగంటడంతో ఫిబ్రవరి నెలలో ట్యాంకర్లకు డిమాండ్ పెరగడం ప్రారంభమైంది. ఏప్రిల్ నెలలో డిమాండ్ తారస్థాయికి చేరి.. లక్షా 70 వేల ట్యాంకర్లు డెలివరీ చేసే పరిస్థితి వచ్చింది. ఈ సారి అలాంటి సమస్యలు రాకుండా.. తగిన ఏర్పాట్లు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగారంగనాథ కళ్యాణం

**శరి లింగంపల్లి జనవరి 11 కరపత్రం**
శనివారము రోజున ధనుర్మాసం సందర్భంగా ఖాజాగూడ లో కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి నిర్వహణలో నేడు గోదా రంగనాథ కళ్యాణం అంగరంగ వైభవంగా జరపడం జరిగింది. కార్యక్రమంలో పురోహితులు సకల శాస్త్రాలతో కళ్యాణం గొప్పగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి ఫౌండేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ నేత పొదుపు పథకం

**హైదరాబాద్ జనవరి 11 కరపత్రం**
గూడూరి శ్రీనివాస్ గారి పిలుపు మేరకు శనివారం రోజు గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తుమ్మల నాగేశ్వర్ రావు చేనేత జౌళి శాఖ మంత్రి గార్లు చేనేత కార్మికులకు వరాల జల్లు కురిపించిన సందర్భంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న భద్రతా పథకం, ప్రకటించి 163 కోట్ల రూపాయలు జి ఓ నెంబర్ 3 ద్వార నిధులు విడుదల చేసిన సందర్భంగా మన్నె రవి కుమార్ నేత టిపిసిసి చేనేత విభాగం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు పద్మశాలి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి జగదీశ్వర్, శ్రీ రామకృష్ణా పురం డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ పున్న గణేష్, తలాటి రమేష్ ,భోగ



జగదీశ్ నేతలి,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ బాలె , చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు నేత, జెల్ల జగన్నాథం సంఘం రమేష్,అమృతం కళ్యాణ్,శివ కుమార్,ఏజిపి హిమాంష్ వర్మ, హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లికోట్ల శ్రీనివాస్

## రవీంద్ర భారతి వడ్డే ఓబన్న 218 వ జయంతోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాదు జనవరి 11 కరపత్రం**
తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని బ్రిటిష్ సామ్రాజ్యానికి వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న బ్రిటిష్ సామ్రాజ్యంపై బాల్య మిత్రుడు ఉయ్యాల వాడ నరసింహ రెడ్డి తో కలిసి వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం చేశారన్నారు తెల్ల దొరలపై పోరాటంలో సైన్యాధిక్షుడిగా ఓబన్న పోషించిన వీరోచిత పోరాటం చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది ఉయ్యాల వాడ నరసింహ రెడ్డి తో ఓబన్న మిత్రత్వం బాల్యం నుంచి మరణం వరకు సాగిందని 39 ఏళ్ల వయసులోనే వీర మరణం పొందిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న కులాలను పక్కన పెట్టీ బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు మరెవరు సాటిరారు కుల గణన సర్వే రాహుల్ గాంధీ చలవ భారత్ జోడో యాత్ర సమయంలో ప్రజల ఆక్రందనలు ం చేసుకొని ప్రధాని మోదీ వెసులు బాటుతో అంబానీ, అదానీ లక్షల కోట్లకు పరిగెడుతున్నారు తెలంగాణలో కుల సర్వే 95 శాతం పూర్తయిందన్నారు కుల సర్వే రిపోర్టు ఆధారంగా బీసీల హక్కులు అడిగేందుకు ఆస్కారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో బీసీ ల పాత్ర కీలకం వడ్డెర కులస్తులు కార్పొరేషన్ చైర్మన్ల పదవులతో సరిపెట్టుకోవద్దు




ఎమ్మెల్యేలుగా పోటీ చేసే స్థాయికి రావాలని కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను డిమాండ్ చేసేందుకు ఆస్కారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ఉద్యగాలు ఇచ్చాం అన్నారు కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్ పదేళ్ల కేసిఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని పదేళ్ల కేసిఆర్ పాలనలో ఒక్క కార్పొరేషన్ కి సంవత్సరంలో లక్ష రూపాయలు ఇచ్చిన పాపానపోలే బిఆర్ఎస్ నేతలు బీసీ లపై కపట ప్రేమ చూపిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధి కట్టుబడి ఉందనీ భవిష్యత్తులోనూ వడ్డేర కులానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## సీఎం స్వగ్రామంలో అనర్హులకు రైతుబంధు

**తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్ జనవరి 11 కరపత్రం**
అప్పుడు ఓట్ల కోసం కాక ఇప్పుడు అధికార వచ్చాక ధోకా రైతుకు సాయం చేయడం అంటే ఈ దేశ సౌభాగ్యానికి సహకారం అందించడం రైతుకు సాయం ఆ కుటుంబానికి సాయం కాదు .. దేశానికి సాయం బీఆర్ఎస్ పాలనలో 11 విడతల్లో 73 వేల కోట్లు రైతులకు అందించాంరైతుబంధు 25 వేల కోట్లు వృధాగా ఇచ్చారని ఆరోపించి మంత్రివర్గ ఉపసంఘం వేశారుమరి ఏడాదిలో మంత్రివర్గ ఉపసంఘం ఏం తేల్చింది ?సీఎం స్వగ్రామంలో అనర్హులకు రైతుబంధు అందిందని నిరూపిస్తారా ?ఉప ముఖ్యమంత్రి సొంతగ్రామంలో అనర్హులకు రైతుబంధు అందిందని నిరూపిస్తారా ?ప్రభుత్వం వద్ద అన్ని లెక్కలు ఉన్నాయి .. మరి ఎందుకు బయట పెట్టడం లేదు ?ఎలుకలున్నాయని ఇల్లు తగలబెడతారా ? రైతుభరోసా అమలు చేయడం చేతగాక రైతుల మీద నిందలు వేస్తున్నారుఅన్నం పెట్టే రైతు యాచించే స్థితిలో ఉండొద్దని దేశానికే ఆదర్శంగా నిలిచే పథకాన్ని కేసీఆర్ గారు ప్రవేశపెట్టారు తెలంగాణలో వ్యవసాయాన్ని ఒక పథకం ప్రకారం దెబ్బతీసే కుట్ర జరుగుతుందన్నారుమొన్నటి దాకా గుట్టలు, రాళ్లు, డిజిటల్ సర్వే, ఐటీ అంటూ చెప్పి ఇప్పుడు అందరికీ ఇస్తామని చెబుతూనే కలెక్టర్ల సమావేశం పెట్టి భారం వారి మీద నెట్టారుపంటలు పండిస్తేనే రైతుభరోసా ఇస్తాం అంటున్నారు సాగునీళ్లు ఇస్తేనే భూములు సాగవుతాయి .. సాగునీళ్లే ఇవ్వకుంటే , పంటలే వేయకుంటే రైతుభరోసా ఎక్కడిది ? పంటలే పండకుంటే ఇక బోనస్ ఎక్కడిది ? మద్దతుధర ఎక్కడిది ?భూమిని నమ్ముకుని కష్టపడే రైతులకు భరోసా ఇచ్చేందుకు ఇన్ని కొర్రీలు పెడుతున్నదన్నారుకోటి 57 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తే ప్రభుత్వం సేకరించింది కేవలం 47 లక్షల మెట్రిక్ టన్నులే .. అందులో సన్నవడ్లు కేవలం 16 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే .. దానికి పూర్తిగా బోనస్ ఇవ్వలేదు పంచ పాండవులు మంచం కోళ్ల వలె ముచ్చటగా ముగ్గురు అని చెప్పి రెండు వేళ్లు చూపినట్లుగా కాంగ్రెస్ పార్టీ పథకాల అమలుతీరు ఉందనివందేళ్లపార్టీ, సీనియర్ నేతలం, మాకు తెలియదా ? మేము దివానెగాళ్లమా అని మీరే చెప్పారు .. ఇప్పుడు పథకాలు అమలు చేయమంటే కేసీఆర్ ప్రభుత్వం మీద నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారుప్రశ్నిస్తే, నిలదీస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నారు అధికారంలో ఉన్న వారు ఉన్న వనరులు ఏమిటి ? ప్రజల అవసరాలు ఏమిటి ? ప్రజలు ఎలా స్వయం సమృద్ధి చెందుతారు అన్న ఆలోచన లేకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయమంటే ప్రతిపక్ష నేతల మీద వ్యక్తిగత దాడులకు, వ్యక్తిత్వ హణనానికి పాల్పడుతుండడం దారుణం అన్నారుఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదయిందిఅయినా సాగునీళ్లను వాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనిబీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీళ్లు, కరంటు ఇచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వంలో ఎవరికీ పట్టింపులేదన్నారు.రాష్ట్రంలో ఎక్కడా కరంటు సరఫరా సరిగ్గా సాగడం లేదు .. కరంటు వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని సాగునీళ్లు లేవన్న సాకుతో రైతులకు సాగునీళ్లు ఇవ్వకుండా రైతుభరోసా ఎగ్గొడితే ఊరుకోం .. నీళ్లు ఇవ్వలేక పోవడం ప్రభుత్వ అసమర్ధత వ్యవసాయ రంగం ప్రాముఖ్యతను గుర్తించి వారికి అండగా నిలిచిన ఘనత కేసీఆర్ గారిదిఎండాకాలంలో మత్తళ్లు దుంకించిన చరిత్ర కేసీఆర్ గారిది .. భారీగా వర్షాలు కురిసినా సాగునీళ్లు ఇవ్వలేని చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు.పండగ కూడా సంతోషంగా చేసుకోలేని పరిస్థితి కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వంరైతులకు ఎగ్గొట్టిన రైతుభరోసా నగదు రూ.17,500 ఇవ్వాలి .. రైతులు అందరికీ రైతుభరోసా అమలు చేయాలిక్షేత్రస్థాయిలో రైతుల సమస్యల మీద ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరించాలి సమస్యల పరిష్కారానికి నిలదీస్తే, హామీల అమలు మీద నిలదీస్తే కేసీఆర్ సర్కారు మీద తోసివేయడం కాంగ్రెస్ సర్కార్ మానుకోవాలన్నారు.కేంద్రంలోని ఎన్డీఎ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కోఆపరేటివ్ ఫెడరలిజం కొనసాగుతుందికాంగ్రెస్ ప్రభుత్వానికి కాలికి ముల్లుగుచ్చుకుండా బీజేపీ కాపాడుతుందనికేటీఆర్ మీద పెట్టిన కేసు విషయంలో ఈడీ కేసు నమోదు చేయడం దానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో నొప్పి లేస్తే ఢిల్లీలో బీజేపీ మందు తయారు చేస్తుంది ఎంఐఎం నేడు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తుంటే బీజేపీ ఎందుకు మాట్లాడడం లేదన్నారుకేసీఆర్, బీఆర్ఎస్ లను బలహీన పరచడమే కాంగ్రెస్, బీజేపీల లక్ష్యంతెలంగాణ ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ మాత్రమేతెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం

## దొంగ దాడులు చేస్తే ప్రతిఘటన తప్పదు

**...బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ....**



**హైదరాబాద్ జనవరి 11 కరపత్రం**
భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడిని ఖండిస్తున్నామనిదాడి చేసిన కాంగ్రెస్ నేతలను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలిరేవంత్ రెడ్డి సీఎం అయ్యాక శాంతిభద్రతలు క్షీణించాయిరేవంత్ రెడ్డి దగ్గర హెూం శాఖ ఉందిసీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అనేక సార్లు బూతులు మాట్లాడారుకాంగ్రెస్ నేతలు నోరు విప్పితే బూతులు మాట్లాడుతున్నారుపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తమ కార్యకర్తలను అదుపులో ఉంచుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇదే రకంగా వ్యవహరిస్తే భవిష్యత్ లో మూల్యం చెల్లించుకుంటారని ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే తప్పు ఏంటిమాకు దాడులు చేతకాక కాదనిదొంగ దాడులు చేస్తే ప్రతిఘటన తప్పదన్నారుకేటీఆర్ పై దొంగ కేసు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారుబెనిఫిట్ షోలు ఉండవన్న సీఎం రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్సినిమాకు పర్మిషన్స్ ఎట్లా ఇచ్చారనిసినిమా వాళ్ళ దగ్గర ఎన్ని డబ్బులు తీసుకుని పర్మిషన్స్ ఇచ్చారన్నారు...బిఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగబాలు ..భువనగిరి బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడి చేసినయూత్ కాంగ్రెస్ నేతలపైకేసులు పెట్టాలిమొన్న అల్లు అర్జున్ ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారుశనివారం రోజు బిఆర్ఎస్ భువనగిరి జిల్లా కార్యాలయంపై దాడి చేశారన్నారురేవంత్ రెడ్డి కేసీఆర్ ను తిడుతూ అనేక సార్లు అసభ్యంగా మాట్లాడారనిఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు.మేము దాడులకు ప్రతి దాడులు చేస్తాముమీ దాడులకు భయపడే వాళ్ళం కాదనిరాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందనిపోలీసులు దగ్గర ఉండి బిఆర్ఎస్ భువనగిరి జిల్లాకార్యాలయంపై దాడి చేయించారుకాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రతిపక్షపార్టీలపై దాడులు చేపిస్తున్నారు దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలన్నారు.